# Swarnandhra Sankranthi Sambaralu

| | |
|---|---|
| Date | : 10-01-2019 to 13-01-2019 |
| Venue | : RISE Campus |
| No. of Participants | : all the students |
| Occation | : Sankranti festival |

RISE NSS unit has taken privilage of celebrating the festival sankranti in the rise campus.

This occasion went for 3days where students enjoyed a lot with different activities like rangoli, dance, skipping, kite flying,and so many cultural activities.

Our management is very friendly as they also included in the program and enjoyed a lot becoming kids for a while playng and flying kites.




N.S.S. Programme Officer
Krishna Sai Prakasam Group of Institutions






N.S.S. Programme Officer
Krishna Sai Prakasam Group of Institutions

# రైజ్‌లో అంబరాన్నంటిన సంబరాలు

**ఒంగోలు రూరల్, జనవరి 9, ప్రభాతవార్త**

స్థానిక రైజ్ కృష్ణసాయి గ్రూపు విద్యా సంస్థలలో ధనుర్మాసం సందర్భంగా సంక్రాంతి వేడుకలు, ఆటల పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు కోలాట నృత్యంతో ఏపి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షులు శిద్దా సూర్యకుమారిని ఆహ్వానించారు. అనంతరం ముగ్గుల పోటీలతోపాటు కబాడీ, టగ్‌ఆఫ్‌వార్, మ్యూజికల్ ఛైర్స్, లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఆర్యవైశ్య మహిళా నేతలు మిరియాల నీరజ, శిద్దా జయశ్రీ, అప్పల మాధవి, గాదంశెట్టి జానకి, అన్నం చంద్రిక వ్యవహరించారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి శిద్దా సూర్యకుమారి మాట్లాడుతూ చదువులతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో రాణిస్తూ తెలుగు సంప్రదాయాన్ని నలు దిశలా చాటాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ శిద్దా వెంకటేశ్వరరావు, రైజ్‌రాగా టీమ్ కోఆర్డినేటర్ సురేఖ, ఫిజికల్ డైరెక్టర్ హిమచంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.







వార్త Thu, 10 January 2019
epaper.vaartha.com/c/35642248

EENADU PAPER

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గులు, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, లెమన్ స్పూన్, కుర్చీలాట నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ శిద్దా వెంకటేశ్వరరావు, ఏపీ ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు శిద్దా సూర్యకుమారి, మిరియాల నీరజ, మాధవి, జానకి, అన్నం చంద్రిక తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సూర్యకుమారి

N.S.S. Programme Officer
...E Krishna Sai Prakasam Group of Institutions

# రైజ్‌లో ఘనంగా కైట్ ఫెస్టివల్








ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ విద్యా సంస్థలో శుక్రవారం గాలిపటాల ఉత్సవాన్ని బాలురకు నిర్వహించినట్లు ఈ ఉత్సవంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కళాశాల వారు తెప్పించి సంక్రాంతి పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా సుమారు 300లకు పైగా గాలిపటాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాగస్వామ్యం అయ్యారని కళాశాలల డైరెక్టర్ డా.ఎ.వి.భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ ఇస్కాల రంగమన్నార్ మాట్లాడుతూ ఇలాంటి పండుగ వాతావరణం రైజ్ కళాశాలలో ఎంతో ఉత్సాహాన్ని కలిగించిందని విద్యార్థులందరూ ఎంతగానో ఆనందాన్ని పొందారని, వీరిలో పాటు అధ్యాపకులు విభాగాధిపతులు , ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.










# రైజ్ కళాశాలలో సంక్రాంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ విద్యా సంస్థల్లో బుధవారం సంక్రాంతి వేడుకల సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించినటుల కళాశాల వైస్ చైర్మన్ శిద్దా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షు రాలు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ సౌత్ ఇండియా మహిళా విభాగం ఎపి, కర్ణాటక అడ్వయిజర్ శిద్దా సూర్యకుమారి నేతృత్వంలో మహిళ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రథమంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్స్ వంటివి నిర్వహించారు. కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి వరల్డ్ ఆర్యవైశ్య ట్రెజరర్ మిరియాల నీరజ, శిద్దా జయశ్రీ, అప్పల మాధవి, వరల్డ్ జిల్లా ఆర్యవైశ్య కోఆర్డినేటర్ గాదంశెట్టి జానకి, వరల్డ్ ఆర్యవైశ్య అడ్వయిజర్ అన్నం చంద్రిక , వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ విచ్చేసి నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను నిర్వహించారు.

ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా శిద్దా సూర్యకుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువే కాకుండా ఇలాంటి సాంప్రదాయమైన కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైజ్ రాగా టీమ్, కోఆర్డినేటర్ సురేఖ, పిడి హేమచంద్రబాబు సహకరించారన్నారు.








N.S.S. Programme Officer
Krishna Sai Prakasam Group of Insti...